



సమ్మేళనంలో పాల్గొన్న కాలనీ నివాసితులు, లీలానగర్ నివాసితులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని

# సంక్షేమ సర్కార్ కావాలా.. దళారి వ్యవస్థ కావాలా..

- ఏ గట్టున ఉంటారో మీరే తేల్చుకోవాలి
- ఓటర్లకు సూచించిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్లు రూ 17 వేలకే అద్దెకిస్తున్నం
- ఎన్నికల సమయంలో వచ్చే వారి మాటలను నమ్మవద్దు



బేగంపేట్‌లో జరుగుతున్న ప్రచారంలో పాల్గొన్న ఓటర్లతో మాట్లాడుతున్న మంత్రి తలసాని

బేగంపేట్/అమీర్‌పేట్ నవంబర్ 25: ఎన్నికల సమయంలో వచ్చి తరువాత ముఖం చాటేసే వారి మాటలను నమ్మవద్దని సనత్‌నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ కోరారు. శనివారం బేగంపేట్‌లోని ఓల్డ్ పాటిగడ్డ, నూర్‌బాగ్‌లలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇప్పుడు ఎన్నికలు రావడం వలన మీ దగ్గరకు ప్రతిపక్షాల నాయకులు వస్తున్నారని ఇన్ని రోజులు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. తాను నిరంతరం మీ మధ్యనే ఉంటూ మీ కష్ట సుఖాలు పంచుకుంటున్నాననే విషయాన్ని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే డ్రైనేజీ రోడ్ల సమస్యలను పరిష్కరించామని చెప్పారు. పేద, మధ్య తరగతి ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని పలు సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అదేవిధంగా స్థానిక పేద ప్రజలకు మేలు చేసే విధంగా పాటిగడ్డలో 6 కోట్లతో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మించి కేవలం రూ.17వేలకే అద్దెకు ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సొంత ఇల్లులేని పేదలకు ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇస్తున్నామన్నారు. మళ్లీ బీఆర్‌ఎస్ అధికారంలోకి రాగానే తిరిగి డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి అర్హులైన వారందరికీ అందజేస్తామన్నారు. అన్ని విధాలు మీ సమస్యల పరిష్కారానికి పాటు పడుతున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ తరుణి, డివిజన్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, శ్రీహరి, నరేందర్‌రావు, శేఖర్ ముదిరాజ్, మహ్మద్ అఖిల్, జావీద్, తదితరులు పాల్గొన్నారు. ఈ క్రమంలో ఓల్డ్ పాటిగడ్డకు చెందిన బీజేపీ నుంచి పలువురు మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు.



మంత్రి తలసానికి మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

**ఎయిర్‌లైన్స్ కాలనీలో....**

బేగంపేట్‌లోని ఇండియన్ ఎయిర్‌లైన్స్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు. కాలనీలో అనేక సమస్యలను పరిష్కరించిన విషయాలను వారికి గుర్తు చేశారు. ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని కూడా ఎన్నికల అనంతరం పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కాలనీ అధ్యక్షుడు నగేష్, జనరల్ సెక్రటరీ గోపాల్, ఉపాధ్యాక్షుడు అరవింద్, రాజేందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లీలానగర్ నివాసితులతో ఆత్మీయ సమ్మేళనం

అమీర్‌పేట్ డివిజన్ లీలానగర్ కాలనీ నివాసితులతో సనత్‌నగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాలనీలో చోటు చేసుకున్న అభివృద్ధిని ఈ సందర్భంగా తలసాని వివరించారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ సమస్యలతో సతమతమవుతున్న దశ నుండి క్రమంగా సమస్యలు లేని కాలనీగా తీర్చిదిద్దేందుకు విశేష కృషి చేసిన తలసానికి కాలనీ నివాసితులు మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందంటూ చేసిన వ్యాఖ్యలకు కాలనీ నివాసితులు హర్ష ధ్వనాలతో తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట్ మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి, బీఆర్‌ఎస్ నాయకులు గులాబ్‌సింగ్ రాజ్‌పురోహిత్, లీలానగర్ అసోసియేషన్ ప్రతినిధులు శర్మ, వెంకటరాజం, అజయ్ అగర్వాల్, సురేందర్ రాజ్‌పురోహిత్ తదితరులు పాల్గొన్నారు.



బన్సీలాల్‌పేట: మంత్రి తలసానికి మద్దతుగా బోయిగూడలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి టి. కృష్ణా గౌడ్, నాయకులు కే.లక్ష్మీపతి, రాజేందర్, దేశపాక శ్రీను, కేఎం.కృష్ణ, సాయికృష్ణ తదితరులు



బోయిగూడలో మంత్రి తలసానికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, సదానంద్, నర్సింహ, శ్రీనివాస్ తదితరులు– బన్సీలాల్‌పేట్

## మంత్రి తలసాని ఎన్నికల ప్రచార సిత్రాలు



బేగంపేట్‌లో జరుగుతున్న ప్రచారంలో పాల్గొన్న ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి తలసాని



బన్సీలాల్‌పేట్: మంత్రి తలసానికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు ఫహీమ్, రజాక్, అబ్బాస్ తదితరులు



కారు గుర్తుకు ఓటేయాలని కోరుతూ భోలక్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి మహేశ్ తదితరులు. – బన్సీలాల్‌పేట్



బన్సీలాల్‌పేట్: చాచానెహ్రూనగర్‌లో మంత్రి తలసానికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి కృష్ణ ముదిరాజ్, శ్రీలక్ష్మీ, మాధవి, దేవరాజ్ తదితరులు.



లీలానగర్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో కాలనీ వాసులతో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



సమావేశంలో పాల్గొన్న కాలనీవాసులు